క్లుప్తంగా

పోలేరమ్మ ఆలయంలో వరికూటి పూజలు



పూజలు చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: స్థానిక పోలేరమ్మ ఆలయంలో కొలుపుల సందర్భంగా సోమవారం వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోత్రనామార్చన, విశేష పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పార్టీ నాయకుడు నల్లూరి సురేంద్ర ఉన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

హనుమంతునిపాడు: కుష్టువ్యాధిపై స్థానిక ఆస్పత్రిలో ఏఎన్‌ఎంలు, నర్సులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్ పరిధిలోని వ్యాధితో బాధపడుతున్న వారి వివరాలు సేకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. డాక్టర్ సందీప్, సీహెచ్‌ఓ చెన్నయ్య పాల్గొన్నారు.

కూలీలకు కనీస వేతనం

సింగరాయకొండ: ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస వేతనం దక్కేలా సిబ్బంది కృషి చేయాలని డ్వామా ఏపీడీ వెంకటస్వామి సూచించారు. మండలంలోని కనుమళ్ల, మూలగుంటపాడు, ఊళ్లపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఏపీడీ మాట్లాడుతూ.. కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. మస్టర్ పరిశీలించిన అనంతరం కూలీలతో పనిచేయించే విధానంపై ఫీల్డ్ అసిస్టెంట్లకు తగిన సూచనలు చేశారు.

1056 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి సోమవారం టంగుటూరు, జయవరం, జరుగుమల్లి, వాలిలేటిపాడు గ్రామాల రైతులు 1086 బేళ్లు తీసుకురాగా 1056 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.245, కనిష్ట ధర రూ.160 పలకగా, సరాసరి ధర రూ.233.58 పలికింది. వేలంలో మొత్తం 33 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నేడు కలికవాయలో గడప గడపకు మన ప్రభుత్వం

సింగరాయకొండ: మండలంలోని కలికవాయ గ్రామంలో మంగళవారం ఉదయం 7 గంటలకు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో చివరి గ్రామం కాబట్టి ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

చిరస్మరణీయుడు చింతలపూడి



నివాళులర్పిస్తున్న చైర్మన్ గఫార్, బీసీ సంఘాల నేతలు

కనిగిరి రూరల్: అందరివాడిగా ప్రజల మన్నలను పొందిన సీనియర్ జర్నలిస్ట్, బీసీ సంఘ రాష్ట్ర నాయకుడు దివంగత చింతలపూడి వెంకట సుబ్బయ్య చిరస్మరణీయుడని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక సుగుణా వతమ్మ సెంటర్‌లో చింతల పూడి వెంకట సుబ్బయ్య 15వ వర్ధంతి సభ అద్దాల వెంకటేశ్వర్లు అధ్యక్షత నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గఫార్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, బీటీఏ జిల్లా దద్దాల శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ పాశం వెంకటేశ్వర్లు, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు జి.రవికుమార్, రాష్ట్ర డైరెక్టర్ చెరుకూరి చిన కాశయ్య, వేల్పుల వెంకటేశ్వర్లు, ద్రోణాదుల చెంచులు, తేజ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు వినికిడి యంత్రం పంపిణీ

టంగుటూరు: మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన సంగా వెంకమ్మకు సోమవారం వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు చేతుల మీదుగా వినికిడి యంత్రం పంపిణీ చేశారు. రాష్ట్ర సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, మన్నం వెంకయ్య, సనగర కోటి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో నూతన ఒరవడి

జరుగుమల్లి(సింగరాయకొండ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో నూతన ఒరవడిని సృష్టించి విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట వేశారని ఎంఈఓ బి నాగేంద్రవదన్ కొనియాడారు. జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట పంచాయతీలోని కేజీబీవీలో సోమవారం నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు జేవీకే కిట్లు అందజేశారు. ఎస్‌ఓ స్రవంతి, పీఈటీ హెప్సిబా, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



జగనన్న ఆణిముత్యాలకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా, అధికారులు, ఇతర నేతలు

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని కంచర్లవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయిలో జగనన్న ఆణిముత్యాలకు ప్రోత్సాహక నగదు, ప్రశంసాపత్రాల పంపిణీ నిర్వహించారు. అనంతరం ఎంఈఓ జె.ప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. పేదరికంతో ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకుడదనే ఉన్నత లక్ష్యంతో అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద, విద్యా కానుక, నాడు నేడు వంటి అనేక బృహత్తర పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పథకంతో రూ.కోట్లు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దినట్లు చెప్పారు. జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల్లో స్ఫూర్తి నిండుకుంటుందని వెల్లడించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను రాయితీలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

కంచర్లవారిపల్లిలో కాలేజీ ఏర్పాటుకు చర్యలు

నియోజకవర్గంలో, కనిగిరి మండలంలో అతి పెద్ద జెడ్పీ ఉన్నత పాఠశాలగా ఉన్న కంచర్లవారిపల్లి పాఠశాల ఏరియాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ, పార్టీ సీనియర్ నాయకులు పోతుకొండారెడ్డి ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బుర్రా సుమారు నాలుగు మండలాలకు కేంద్రంగా ఉన్న కంచర్లవారిపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కంచర్లవారిపల్లి అన్ని మండలాలకు జంక్షన్ పాయింట్‌గా ఉన్నందున జూనియర్ కళాశాల ఏర్పాటుతో అనేక గ్రామాల విద్యార్థులకు కళాశాల విద్య చేరువగా ఉంటుందనే ఆవశ్యకతను విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన మొగుళ్లూరుకు చెందిన ప్రహ్లాదరెడ్డి, హరి కృష్ణారెడ్డిలకు ప్రథమ బహుమతి రూ.15వేలు, గోల్డ్ మెడల్, కనిగిరి మోడల్ స్కూల్ విద్యార్థి ఏ మణికంఠకు ద్వితీయ బహుమతి రూ.10వేలు ప్రశంసా, నేరేడుపల్లికి చెందిన ఎం స్పందనకు తృతీయ బహుమతి రూ.5వేలు ప్రశంసా, అలాగే నియోజకవర్గ స్థాయిలో ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల్లో అగ్రస్థానంలో నిలిచిన పి.అజయ్, (ఎంపీసీ), ఎస్‌కే నాగూర్‌బీ(హెచ్‌ఈసీ), సి. తోసెఫ్(బైపీసీ), యు మరియదాసు (సీఈసీ)లకు ప్రోత్సాహక నగదుతో పాటు ప్రశంసాపత్రాలను ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వర రావు, సర్పంచ్ పోతు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, గంగసాని హుసేన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకుల రెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, ఆరు మండలాల ఎంఈఓలు దేవిరెడ్డి రామిరెడ్డి, ఆర్ శ్రీనివాసులు, యు నారాయణరెడ్డి, దాసు ప్రసాద్, కరుణ కుమారి, రాజాల కొండారెడ్డి, హెచ్‌ఎంలు విజయభాస్కర్ రెడ్డి, ఓమేగా రామిరెడ్డి, కేవీ, మాజీ సర్పంచ్ మల్లెల యాకోబు, వైస్ ఎంపీపీ గాలిబోయిన ధనుంజయ్, ఓకేరెడ్డి, జి.బొర్రారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం పథకాలు అందాలి

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించను
- జల్లెడ పట్టి ప్రతి అర్హుడికి పథకాలు అందజేయాలి
- ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



వాగుపల్లిలో జగనన్న సురక్ష ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి జగనన్న సురక్ష పేదల పాలిట శ్రీరామ రక్ష లాంటిదని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని వాగుపల్లి సచివాలయ పరిధిలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకూడదనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్షా కార్యక్రమం ద్వార ప్రతి ఇంటికి జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాలు అందచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నూరుశాతం సంక్షేమ పథకాలు ప్రతి గడపలో అందాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి, వారికి కావాల్సిన 11 రకాల ధ్రువీకరణ పత్రాలను ఫీజు లేకుండా ఫ్రీ గా అందచేయాలన్నారు. సర్పంచ్ గోవిందరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సర్పంచ్‌లు రాయుడు, బాబు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీ హరిరెడ్డి పాల్గొన్నారు.

బాధ్యతగా వ్యవహరించండి

సచివాలయ సిబ్బంది, వలంటీర్లు బాధ్యతగా వ్యవహరించి ఏ ఒక్క అర్హుడికి అన్యాయం జరగకుండా సంక్షేమ పథకాలను అందచేయాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయం పరిధిలోని వార్డుల్లో జగనన్న సురక్ష సర్వేను ప్రారంభించారు. 13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్ అధ్యక్షత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎస్. హరిబాబు అన్నారు. మండలంలోని వాలిచర్లలో జగనన్న సురక్షలో భాగంగా అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. పంచాయతీ విస్తరణ అధికారి షేక్ షరీఫ్, కార్యదర్శి శ్రావణ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

పామూరు: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా పొందవచ్చని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని వగ్గంపల్లె, ఇనిమెర్ల సచివాలయాల పరిధిలో నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీపీ పర్యవేక్షించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే నిర్వహించాలి



మాట్లాడుతున్న ఆర్‌డీఓ విజయ్‌కుమార్

పీసీపల్లి: ఓటర్ గణనపై ప్రతి ఒక్క బీఎల్‌ఓ ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆర్డీఓ విజయ్‌కుమార్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరు కల్లా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఒక్క బీఎల్‌ఓ ప్రతి రోజు 20 ఇళ్లను సర్వే చేయాలన్నారు. ఓటర్లలో చిరునామా మార్పులు, కొత్త ఓట్ల చేర్పులు, పేరు మార్పులు, ఫొటో మార్పులు, ఆధార్ సీడింగ్, దొంగ ఓట్లను గుర్తించుట, 2 కిలోమీటర్ల పరిధిలో బూత్‌లు ఉన్నాయా లేదా, పోలింగ్ బూత్‌లు విశాలంగా ఉన్నాయా.. లేక ఏమైనా సమస్యలు ఉన్నాయా లేదో గుర్తించాలన్నారు. ఓటర్లలో ట్రాన్స్ జెండర్లను కూడా గుర్తించాలన్నారు. ప్రతి రోజు చేసిన సర్వేను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఇటీవల లక్ష్మక్కపల్లిలో జరిగిన దొంగ పట్టాల గురించి వివరణ కోరగా..తనకు సమాచారంలేదని, పత్రికల్లో వచ్చిన కథనాలు చూశానని సంబంధిత అధికారులతో విచారణకు ఆదేశించానన్నారు. తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, వీఆర్‌ఓలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతోనే భవితకు భరోసా



బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, నేతలు

పామూరు: ఉన్నత విద్యే నేటి యువత భవితకు భరోసానిస్తుందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో సోమవారం ఎస్‌ఓ ఎ.సజన అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఎదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థినులు శ్రీదేవి, అనూష, మాధురిలకు ప్రశంసాపత్రం, మెడల్, నగదు బహుమతులు అందేశారు. వైస్ ఎంపీపీ ఏసురత్నం, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరెడ్డి, జే.గోవిందయ్య, నాయబ్‌రసూల్, మండ్లా శైలజ, వాణి, జయ, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



మాట్లాడుతున్న కనిగిరి డీఎస్పీ రామరాజు



మాట్లాడుతున్న కందుకూరు జడ్జి పూర్ణిమదేవి

కనిగిరి రూరల్: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు అందరం కృషి చేద్దామని డీఎస్పీ ఆర్ రామరాజు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని సోమవారం కనిగిరిలో నిర్వహించారు. సీఐ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాదక ద్రవ్యాల వాడకం, కల్గి ఉండటం, సరఫరా, అమ్మకం, రవాణా లాంటివి చట్ట రీత్యా నేరమని తెలిపారు. అటువంటి వారిపై పీడీ యాక్ట్, క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని హెచ్చరించారు. ఎస్సై దాసరి ప్రసాద్, ఏఎస్సై ముల్లా, సయ్యద్ బాషా, వివిధ మండలాల ఎస్సైలు సెబ్ అధికారులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ సంస్థల ఆధ్వర్యంలో అవహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, న్యాయవాది సర్సారెడ్డి, మంద్రు రమేష్, నవ కుమార్, సెబ్ అధికారులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసకావద్దు

సింగరాయకొండ: మాదకద్రవ్యాల బారినపడి యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పూర్ణిమదేవి హితవు పలికారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం కందుకూరు కోర్టు, న్యాయసేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. న్యాయవాదులు సన్నెబోయిన శ్రీనివాసులు, కొల్లూరి సత్యన్నారాయణ, సంపత్‌కుమార్, కోర్టు సిబ్బంది శ్రీమన్నారాయణ, పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి

హనుమంతునిపాడు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓలు జి.పెద్దిరాజు, రెండో ఎంఈఓ ఎస్ రమణయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం జీవీ సురేష్‌బాబు అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, సాంకేతికను అందిపుచ్చుకొని ఎన్నో సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. విద్యా కమిటీ చైర్మన్ తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30 లోగా ఈకేవైసీ పూర్తి చేయాలి

పీసీపల్లి: పెండింగ్‌లో ఉన్న ఈకేవైసీ ఈ నెల 30 లోగా పూర్తి చేయాలని ఏఓ వెంకటస్వామి అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆర్‌బీకే సిబ్బంది, రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌బీకేల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 100శాతం సబ్సిడీపై ఎల్‌ఆర్‌జీ-52 రకం విత్తనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ సహాయకులను అడిగి తీసుకోవాలన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, వెంగల రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

సింగరాయకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను చేర్పించాల్సిన బాధ్యత పేరెంట్స్ కమిటీ సభ్యులపై ఉందని ఎంఈఓ బి.శివన్నారాయణ పేర్కొన్నారు. కలికవాయ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సర్పంచ్ చిడిపూడి వెంకటరత్నం తన మనవరాలు విదితరెడ్డిని పాఠశాలలో చేర్పించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుడు వెంకటస్వామి తన సొంత నిధులతో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేశారు. ఎంపీటీసీ యు.అరుణకుమారి, హెచ్‌ఎం ఎస్.సురేంద్రకుమార్, పీఎంసీ చైర్మన్ వేణుగోపాలరెడ్డి, కమిటీ సభ్యుల పాల్గొన్నారు.

భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

పామూరు: దళితుల భూములు ఆక్రమించి అక్రమంగా పట్టాలు పొంది ఆన్‌లైన్ చేయించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ ఆవుల సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఇనిమెర్ల రెవెన్యూ పరిధిలోని నర్రమారెళ్ల గ్రామానికి చెందిన దళితులు సాగుచేసుకుంటున్న భూములను స్థానికేతరులు అక్రమంగా అసైన్‌మెంట్ కమిటీ తీర్మానం లేకుండా పట్టాలు పొందారన్నారు. దీనిపై జిల్లా అధికారుల ఆదేశాలతో గత తహసీల్దార్ విచారణ జరిపి వాటిని రద్దు చేయాలని సూచించారన్నారు. తక్షణం ఆ పట్టాలను రద్దు చేసి అర్హులకు పట్టాలు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.



భారీ కేక్ కట్ చేస్తున్న వరికూటి దంపతులు

గడప గడపకూ సంక్షేమ పథకాలు

- వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- కారుమంచిలో గడప గడప మన ప్రభుత్వం
- నియోజకవర్గంలో 95 వేల గడపలు పూర్తి

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతుండటంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని కారుమంచి గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, పార్టీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లిన అశోక్‌బాబు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. గత నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి కలిగిన లబ్ధిని వివరించారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇంటి పట్టా పంపిణీ చేసినట్లు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలోఒక్కరికైనా నివేశన స్థలం ఇచ్చిన దాఖలాల్లేవన్నారు. మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

95 వేల గడపలు పూర్తి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 95 వేల గడపలను సందర్శించడం పూర్తయిన సందర్భంగా కారుమంచిలో వరికూటి అశోక్‌బాబు తన సతీమణి లక్ష్మితో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, రాష్ట్ర సర్పంచుల సంఘ అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, సచివాలయ కన్వీనర్లు బుల్లా శ్రీను, మన్నం శ్రీనివాసులు, కంజుల వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. సీఎస్‌పురం పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం పరిపాలన సాగిస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తొలుత వీరాంజనేయులు, ఎంపీటీసీ బత్తుల మాలకొండయ్య, జెడ్పీటీసీ మేకల శ్రీను, సంగిశెట్టి వాసు, కోటా రమేష్, బత్తుల కొండయ్య, గంగసాని గుంటయ్య, ఖాజా, బత్తుల శ్రీను, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, దేవరాజ్, మితికల గురవయ్య, బీటీఆర్, జయరెడ్డి, బి తిరుపతిరెడ్డిలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సన్మానించారు.భవనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఉడుముల నారాయణ రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో పరిపాలన ఘనత సీఎం జగన్‌దే

- కలెక్టర్ దినేష్‌కుమార్
- పెద్ద కనుమళ్లలో సచివాలయ భవనం ప్రారంభం



సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

సింగరాయకొండ: మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కనుమళ్ల పంచాయతీ పెద్ద కనుమళ్లలో నూతనంగా రూ.45 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని సోమవారం రాత్రి కలెక్టర్ ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, సర్పంచ్ మలినేని ఇందిర, ఎంపీపీ కట్టా శోభారాణి, కనుమళ్ల సొసైటీ అధ్యక్షుడు మలినేని వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ కొండయ్య, డీఇ రవిబాబు, ఏఈ కోట శ్రీహరి, ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, తహసీల్దార్ సీహెచ్ ఉష, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి చెరువు కాపాడండి

సాగు, తాగునీటి అవసరాలు తీరుస్తున్న కనుమళ్ల చెరువులోకి సింగరాయకొండ పంచాయతీ నుంచి మురుగు వస్తుండటంతో కలుషితంగా మారుతోందని స్థానిక యువత కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇదే సమస్యను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందిని డక్ హేచరీస్ ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభలో కలెక్టర్‌కు వరికూటి వివరించారు. త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

1.50 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్డు అభివృద్ధి



కూచిపూడి నుంచి గార్లపేట వరకు నూతనంగా నిర్మించిన తారురోడ్

మర్రిపూడి: మండలంలోని కూచిపూడి గ్రామం నుంచి గార్లపేట వరకు దాదాపు రూ.12.5 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బీ రోడ్డును ప్రభుత్వం రూ.1.50 కోట్లతో అభివృద్ధి చేసింది. అయితే ‘గ్రామీణ పాలన అస్తవ్యస్తం’ అంటూ పచ్చ పత్రికలో సోమవారం ఓ కథనం ప్రచురితం కావడంపై ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పంచాయతీలో నిధులు లేకపోతే ఆర్‌అండ్‌బీ అధికారుల అనుమతితో వేమవరం గ్రామంలో పేరయ్య ఇంటి నుంచి కొండయ్య ఇంటి వరకు దాదాపు 100 మీటర్లు దూరం రూ.5 లక్షలతో సైడ్ కాలువ నిర్మించి, కప్పు వేసిన దృశ్యం కనిపించలేదా? అని గ్రామ సర్పంచ్ ముప్పరాజు సుబ్బయ్య ప్రశ్నించారు. వేమవరం గ్రామాభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మించేందుకు వదిలేశారని, ఈ క్రమంలో వర్షం పడటంతో కాస్త నీరు చేరాయని ఆర్‌అండ్‌బీ అధికారులు పేర్కొన్నారు. గ్రామంలో 200 మీటర్ల సీసీరోడ్, చెరువు కట్ట కింద కిలోమీటరు దూరం తారురోడ్, రెండు కల్వర్టులు ఏర్పాటు చేసేందుకు రూ.60 లక్షలతో ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే పనులు చేపడతామని ఆర్‌అండ్‌బీ డీఈ మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు.

సీసీ రాజేశ్వరి మృతి

కనిగిరి రూరల్: హెచ్‌ఎంపాడు సీసీగా పనిచేస్తున్న పాతకోట రాజేశ్వరి (45) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక 18వ వార్డులోని పెరుమాళ్ల వారి వీధిలోని గృహంలో రాజేశ్వరి భౌతిక కాయాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, సీనియర్ న్యాయవాది మాచవరపు సుబ్రహ్మణ్యం, మదర్ థెరిస్సా సేవా సమితి నాయకులు ఎస్‌ఎస్ రసూల్, పచ్చవ శేఖర్, ఏరియా కో ఆర్డినేటర్ కత్తి కళ్యాణ్, యూనియన్ నాయకులు జె.నారాయణ, వి.ఎజ్రా, కె.కోటేశ్వరరావు, ఎస్‌కే జిలానీ, నివాళులర్పించారు.